## రహదారుల అభివృద్ధికి

# కేంద్ర నిధి నుంచి రూ. 620 కోట్లు

- మంత్రి తుమ్మల ప్రకటన

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో రహదారుల అభివృద్ధికోసం కేంద్ర రోడ్డు నిధి(సీఆర్ఎఫ్) నుంచి రూ. 620 కోట్లు మంజూరైనట్లు రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది రూ. 400 కోట్లను కేంద్రం మంజూరు చేసిందని, తాజాగా మంజూరు చేసిన మొత్తం దానికి అదనమని పేర్కొన్నారు. 'తాజాగా మంజూరు చేసిన నిధులతో తొమ్మిది జిల్లాల(పాత జిల్లాల ప్రకారం) పరిధిలో 604.80 కిలోమీటర్లమేర రహదారులను అభివృద్ధి చేయనున్నాం. ఈ నిధులను రాబట్టేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు నిర్వహించారు. నిధులు విడుదల చేసినందుకు కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీకి కృతజ్ఞతలు. సీఎం చొరవ లేకపోతే ఇది సాధ్యమయ్యేది కాదు. మరో రూ. మూడు వేల కోట్ల పనులకు కేంద్రం వద్ద అనుమతులు రావాల్సి ఉంది' అని తుమ్మల ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### కేంద్రం నిధులతో చేపట్టే పనులు... (పాతజిల్లాల ప్రకారం)

| జిల్లా | రహదారి నిడివి(కి.మీ.) | వ్యయం (రూ. కోట్లలో) |
|---|---|---|
| ఆదిలాబాద్ | 44.10 | 47.00 |
| కరీంనగర్ | 83.91 | 83.00 |
| ఖమ్మం | 74.70 | 76.00 |
| మహబూబ్‌నగర్ | 92.05 | 90.00 |
| మెదక్ | 64.10 | 74.00 |
| నల్గొండ | 71.20 | 70.00 |
| నిజామాబాద్ | 55.94 | 55.00 |
| రంగారెడ్డి | 45.10 | 47.00 |
| వరంగల్ | 73.70 | 78.00 |